




అరుంధతి కోటలో అవినీతి నేత

- దండుకోవడమే ఆ ప్రజాప్రతినిధి పని
- ఆయన తనయుడిది కూడా అదే దారి
- పేకాట, రేషన్ బియ్యం అక్రమ రవాణాలో వాటా
- లే అవుట్లు వేస్తే కమీషన్ ముట్టజెప్పాల్సిందే
- పేదలకు ప్లాట్ల పేరిట కోట్ల రూపాయల వసూలు
- వివిధ ఫ్యాక్టరీల నుంచి నెలవారీ మామూళ్లు
- తమ మనుషులతో భూకబ్జాలకు దిగుతున్న వైనం
- హద్దేలేని అక్రమాలు.. ఆగ్రహం వ్యక్తం చేస్తున్న జనాలు

నంద్యాల, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): ఆ కుటుంబానిది మొదటి నుంచి ఫ్యాక్షన్ చరిత్రే! రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ప్రవర్తన మార్చుకుని తమకు మేలు చేస్తాడని నమ్మి నియోజకవర్గ ప్రజలు ఆయనను గెలిపించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత తన అసలు రంగును చూపించడం మొదలుపెట్టారు. దీనికి తోడు ఆయన తనయుడు కూడా రంగంలోకి దిగి కబ్జాలు, బెదిరింపులు, సెటిల్మెంట్లతో బాధితులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. తండ్రీ కొడుకులిద్దరి ఆగడాలతో నియోజకవర్గంలో పేకాట, రేషన్ అక్రమ రవాణా, కబ్జాల పర్వం విచ్చలవిడిగా సాగుతోందన్న విమర్శలున్నాయి. దీనికి తోడు ఇక్కడి ఫ్యాక్టరీల నుంచి నెల నెలా మామూళ్లు కూడా తీసుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అంతేగాకుండా ఓ వర్గం పూజలు చేసే దేవుడి భూములను సైతం వదలకుండా మైనింగ్‌కు పాల్పడ్డారని తెలుస్తోంది. ఇలా చెప్పుకుంటూ పోతే వీరి ఆగడాలకు అంతే లేదు. వచ్చే ఎన్నికల్లో వీరికి మళ్లీ ఓటేస్తే తమను కట్టుబట్టలతో నిలబెడతారేమోనని నియోజకవర్గ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.


ఫ్యాక్టరీ యజమానులకు చుక్కలు

ఈ నియోజకవర్గంలో ఫ్యాక్టరీలు ఎక్కువ. దీంతో చాలా మందికి ఉపాధి లభిస్తోంది. అయితే ఈ ఫ్యాక్టరీలు సక్రమంగా నడవాలంటే మాత్రం సదరు నేతకు మామూళ్లు ఇవ్వాల్సిందే! లేకపోతే అధికార పార్టీ నేత ఏవో కొర్రీలు పెట్టడం, విజిలెన్స్ కేసులు పెట్టి వేధించడం మొదలుపెడతాడు. అవుకు, కొలిమిగుండ్ల మండలాల్లోని పలు గ్రామాల్లో మైనింగ్ భూముల యజమానులపై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేశాడన్న ఆరోపణలున్నాయి. ఆయన ధాటికి తట్టుకోలేని కొంతమంది తమ మైనింగ్ భూముల్లో కొద్ది శాతాన్ని కట్టబెట్టి లబోదిబోమంటున్నారని సమాచారం. సదరు నేత ఆగడాలు ఇక్కడితో ఆపకుండా బ్రహ్మంగారి మఠం వద్ద రవ్వలకొండలో అక్రమ మైనింగ్ చేస్తూ కోట్లు సంపాదించాడన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇలా తనది కాని దానిలో వాటాలు, తన అనుయాయులతో అక్రమ మైనింగ్ చేస్తూ నియోజకవర్గంలోని భూములను చెరబడుతున్నాడని నియోజకవర్గ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

దండుకోవడమే పని..

నియోజకవర్గంలో భూములు ధరలు పెరిగిపోవడంతో ఈ ప్రాంతంలో ఇబ్బడిముబ్బడిగా అవుట్లు వెలుస్తున్నాయి. తన నియోజకవర్గంలో ఎక్కడ లే అవుట్ వేసినా కమీషన్ ముట్టజెప్పాల్సిందేనని ఆయన ఆదేశించారు. చెప్పినట్లు వినకపోతే ఏం జరుగుతుందోనన్న భయంతో వెంచర్ల యజమానులు ఆయన అడిగినంత ఇస్తున్నారు. బ్రహ్మంగారి మఠాన్ని అనుకుని వేసిన లే అవుట్లలో ఎకరాకు రూ.20 లక్షలు వసూలు చేసినట్లు తెలుస్తోంది. ఇక మిట్టపల్లి దగ్గరలోని 9 ఎకరాల వెంచరులో సదరు యజమాని నుంచి రూ. కోటి 60 లక్షలు వసూలు చేసినట్లు సమాచారం. రేషన్ బియ్యం అక్రమ దందాలో కూడా సదరు నేత హస్తం ఉందని తెలుస్తోంది. ఆయన ముఖ్య అనుచరుడు నడిపిస్తున్న రేషన్ దందాలో నెలకు రూ.7.5 లక్షలు అందాల్సిందే! ఇక నియోజకవర్గంలో బెల్టు షాపులను కూడా ఆ నేత అనుచరులే నడిపిస్తున్నారు. ఆయా షాపుల నుంచి కూడా నెలవారీ మామూళ్లు తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. అంతేగాకుండా సర్పంచులను ఏకగ్రీవం చేసినందుకు భారీగానే డబ్బులు వసూలు చేశాడన్న ప్రచారం ఉంది. ఇక పేద ప్రజలకు ఉపయోగపడే ఆస్పత్రి నిర్మాణం విషయంలోనూ సదరు నేత చేతివాటం చూపించాడన్న ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడ ఆస్పత్రి కట్టేందుకు తీసుకువచ్చిన సామగ్రిని తరలించి తన సొంతింటి నిర్మాణానికి వాడుకున్నాడన్న విమర్శలు ఉన్నాయి. ఇలా వీలున్న ప్రతి చోట తన హస్తవాసి చూపించి సదరు నేత ఈ ఐదేళ్లలో భారీగా ఆస్తులు కూడబెట్టాడని నియోజకవర్గ ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు.

విచ్చలవిడిగా పేకాట..



జిల్లాలో ఆ నియోజకవర్గం పేకాట, చింతపిక్కలాటకు మారుపేరుగా నిలిచింది. ఈ నియోజకవర్గంలో బనగానపల్లె, కోవెలకుంట్ల, కొలిమిగుండ్ల, నొస్సం, అవుకు వంటి ప్రాంతాల్లో విచ్చలవిడిగా పేకాట నడుస్తోంది. ఇక్కడి స్థావరాలకు జిల్లా నుంచే కాకుండా కర్నూలు, అనంతపురం, కడప జిల్లాల నుంచి కూడా పేకాటరాయుళ్లు వచ్చేవారు. కోట్లలో నడిచే ఈ పేకాట స్థావరాలను సదరు నేత అనుచరులు దగ్గరుండి మరీ నడిపించేవారన్న విమర్శలు ఉన్నాయి. ఏ అడ్డంకి లేకుండా నడిచేందుకు ఆయా స్థావరాల నిర్వాహకుల నుంచి నెల నెలా భారీగా ముడుపులు అందుకునేవాడని, ఇక ఈ పేకాట స్థావరాల వైపు పోలీసులు కన్నెత్తి చూడకుండా వారికి కూడా మామూళ్ల ఇప్పించేవాడని సమాచారం. కొద్ది నెలల కిందట అవుకులోని పేకాట స్థావరాలపై పోలీసులు దాడి చేసినప్పుడు సదరు నేత అండతోనే చాలా మంది పేకాటరాయుళ్ల మీద పోలీసులు కేసు నమోదు చేయకుండా వదిలేశారని సమాచారం. సదరు నేత పేకాట దాహంతో చాలా మంది కుటుంబాలు రోడ్డున పడినట్టు తెలుస్తోంది.

పేదలకు ఇళ్ల పేరిట..

అర్హత ఉన్న పేదలకు ఇళ్ల స్థలాలను ప్రభుత్వం మంజూరు చేసింది. దీనిని కూడా సదరు నేత ఆదాయ మార్గంగా ఎంచుకున్నాడు. నియోజకవర్గంలో ప్రతి మండలంలో అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు, డీకేటీ భూములు ఇప్పిస్తానని, అయితే ఖర్చుల కోసం కొంత డబ్బు ముట్టజెప్పాలని కోరాడు. ఇంటి స్థలం, భూములు వస్తాయన్న ఉద్దేశంతో చాలామంది సదరు నేత అనుచరులకు డబ్బులు ముట్టజెప్పారు. ఇలా కొలిమిగుండ్ల, బనగానపల్లె అయ్యప్పస్వామి దేవాలయం వద్ద భూములు ఇప్పిస్తానని చెప్పి ఒక్కక్కరి నుంచి రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు వసూలు చేసి కోట్ల రూపాయలను దండుకున్నారు. అలాగే నియోజకవర్గంలో ఆటోవర్కర్ యూనియన్ వారి కోసం మెకానిక్ షెడ్లకు పట్టాలు ఇప్పిస్తానని మోసం చేశాడు. అలాగే జుర్రేరు వాగులో కార్పెంటర్లకు డబ్బులు తీసుకుని అక్రమంగా స్థలాలు ఇప్పించాడు. ఇలా పేద ప్రజల ఆశలను సొమ్ము చేసుకుంటూ సదరు నేత బాగానే గడించాడని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అంతేగాకుండా జగనన్న కాలనీల పేరిట జరిపిన భూసేకరణలో కూడా చాలా అవకతవకలు జరిగాయన్న విమర్శలున్నాయి. సదరు వైసీపీ నేత రైతుల వద్ద నుంచి తక్కువ రేటుకు కొని, ప్రభుత్వానికి ఎక్కువ రేటుకు అమ్ముకుని డబ్బులు బాగానే దండుకున్నాడని సమచారం.

భూమి కనిపిస్తే చాలు..

తన నియోజకవర్గంలో ఎక్కడైనా ప్రభుత్వ భూమి కనిపిస్తే చాలు తన కుటుంబం వశమయ్యే వరకు సదరు వైసీపీ నేతకు కంటిమీద కునుకు రాదు. నియోజకవర్గంలోని పండ్లాపురం గ్రామానికి చెందిన వాగు పోరంబోకు భూములను మైనింగ్ భూముల కింద మార్చి తన భార్య పేరుమీద రిజిస్ట్రేషన్ చేయించాడని సమాచారం. ఇక బనగానపల్లెలోని ఓ సొసైటీకి చెందిన భూములను తన కొడుకు పేరిట రిజిస్ట్రేషన్ చేయించాడన్న విమర్శలున్నాయి. అంతేగాకుండా అనువైన భూములు ఉన్నాయని తెలిస్తే ఇలా రాత్రికి రాత్రి వాటి రికార్డులు మార్చి తమ పరం చేసుకున్నాడని సమాచారం. ఇక ఎక్కడైనా లిటిగేషన్ భూములు ఉంటే చాలు ఆయన అనుయాయుల ద్వారా వాటిని సొంతం చేసుకుంటాడన్న ప్రచారం కూడా ఉంది. ఆయన అనుచరుల ఆగడాలు నంద్యాల పట్టణానికి కూడా వ్యాపించాయన్న విమర్శలున్నాయి. ఇక్కడ భూముల భూకబ్జాల విషయంలో తోటి నాయకుడి అనుచరులతోనే గతంలోనే గొడవలైన సంఘటనలు ఉన్నాయి.



తండ్రి బాటలోనే తనయుడు..

'ఆవు చేలో మేసే దూడ గట్టున మేస్తుందా?' అన్న చందాన నియోజకవర్గంలో సదరు నేత చేస్తున్న ఆగడాలను ఒంటబట్టించుకున్న కొడుకు అదే దారిలో సాగుతున్నాడన్న విమర్శలున్నాయి. తండ్రి పేరును ఉపయోగించుకుని సెటిల్మెంట్లు, దందాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. కొలిమిగుండ్ల, కోవెలకుంట్ల లే అవుట్లలో కొడుకు కూడా బాగానే దండుకున్నట్లు సమాచారం. తన మాట వినని వారిని బెదిరించడం, అక్రమ కేసులు పెట్టి వేధించడం ఆయనకు అలవాటైన పని అని తెలుస్తోంది. ఇక ఎవరైనా ఆయన తండ్రికి వ్యతిరేకంగా వార్తలు రాసినా, మాట్లాడినా ఫోన్లు చేసి తామేంటో తమ పవరేంటో తెలుసా? అని భయభ్రాంతులకు గురిచేసిన ఘటనలు కూడా గతంలో ఉన్నాయన్న ప్రచారం కూడా ఉంది.



పులకించిన భద్రగిరి

కన్నుల పండువగా సీతారాముల కల్యాణ వేడుక

భద్రగిరి పులకించింది.. భక్తకోటితో హోరెత్తింది. పవిత్ర పుణ్యక్షేత్రం భద్రాచలంలో బుధవారం సీతారాముల కల్యాణ వేడుక అంగరంగ వైభవంగా సాగింది. తెల్లవారుజాము నుంచే మొదలైన వేడుక మధ్యాహ్నం ముత్యాల తలంబ్రాలతో ముగిసింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున చీఫ్ సెక్రటరీ శాంతికుమారి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. డిప్యుటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి పీఎస్ నరసింహ, హైకోర్టు అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఐజీ ఏవీ రంగనాథ్, టీటీడీ మాజీ చైర్మన్ కనుమూరి బాపిరాజు, దేవనాథ రామానుజ జీయర్‌స్వామి తదితరులు తరలివచ్చి కల్యాణ వేడుకను తిలకించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాక దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలిరావడంతో భద్రాచలం కోలాహలంగా మారింది.

-భద్రాచలం



కల్యాణం వీక్షిస్తున్న మంత్రి సురేఖ, సీఎస్ శాంతికుమారి



పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



జీలకర్ర బెల్లంను భక్తులకు చూపుతున్న దృశ్యం



స్వామివారి ఊరేగింపు



ద్వారకా తిరుమల దేవస్థానంవారి పట్టువస్త్రాలు



వైభవంగా సీతారాముల కల్యాణం

శ్రీశైలం, ఏప్రిల్ 17: శ్రీశైలక్షేత్రంలో బుధవారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. సీతారాముల కల్యాణంను దేవస్థానం ఘనంగా నిర్వహించింది. దేవస్థానానికి అనుబంధ దేవాలయమైన ప్రసన్నాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలోని రామాలయంలో సీతారాముల కల్యాణోత్సవం జరిపించారు. కల్యాణోత్సవంలో ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పం పఠించారు. కల్యాణోత్సవంలో సహాయ కార్యనిర్వహణాధికారి హరిదాసు, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే క్షేత్రపరిధిలోని లలితాంబికా వాణిజ్య సముదాయంలో వ్యాపారస్తులు సీతారాముల కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కల్యాణోత్సవం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాద వితరణ చేశారు.



సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ప్రభుత్వ వైద్యశాలలో వసతులేవీ?

మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి ఫైర్

బనగానపల్లె, ఏప్రిల్ 17: బనగానపల్లె పట్టణంలో సీఎం జగన్ ఇటీవల ప్రారంభించిన వంద పడకల ఆస్పత్రిలో కనీస వసతులు కూడా లేవని, వైద్య పరికరాలు కూడా లేవని బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా ఎన్‌జీవో కాలనీ, విద్యుత్ కార్యాలయం ఆవరణలో బీసీ ఇంటింటి ప్రచారం చేశారు. బీసీ మాట్లాడుతూ రాత్రి వేళల్లో ప్రథమ చికిత్సకు కూడా దిక్కులేని పరిసితి ఉందని అన్నారు. పైన పటారం, లోన లొటారంలాగా బనగానపల్లె 100 పడకల ఆస్పత్రి ఉందని విమర్శించారు. వైసీపీ దళిత ద్రోహుల పార్టీ అన్నారు. జగన్ దళితులను అవమానించిన వారికి ఆశ్రయమిస్తున్నారని ఆరోపించారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు అధికమయ్యాయన్నారు. ఎన్టీఆర్ జిల్లాకు చెందిన దళిత యువకుడు కొంద్ర శ్యామ్‌కుమార్‌ను కొందరు శాడిస్టులు నాలుగు గంటలపాటు నిర్బంధించి చిత్రహింసలు పెట్టారని, దాహం వేస్తే ఆయన నోట్లో మూత్రం పోసి సభ్యసమాజం తలిదించుకునేలా చేశారన్నారు. సీఎం జగన్‌కు ఏమాత్రం మనస్సాక్షి ఉన్నా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వంలో ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్‌బాబు తాను కూడా బాధితుడినే అని వాపోయారని తెలిపారు. దళిత అంగన్‌వాడీ కార్యకర్తలను సైతం వేధించారన్నారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతోనే ఏపీ అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్‌జీవో కాలనీలో ఇంటింటి ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి



మంచి ముహూర్తం..

జన కేతనం

ఆంధ్రజ్యోతి

మల్లన్న సన్నిధిలో పొరుగు జిల్లా అభ్యర్థి



అభిమానులతో పరిటాల సునీత, తనయుడు శ్రీరామ్

ఎన్నికల కమిషన్ వేటు

ఆత్మకూరు తొలి ఎమ్మెల్యే వెంగళరెడ్డి

- నియోజకవర్గంగా ఏర్పడిన తొలిసారే వరించిన మంత్రి పదవి
- ఆయన హయాంలోనే కర్నూలు ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు
- ఆయన జ్ఞాపకార్థంగా ఆత్మకూరులో ఎ. వెంగళరెడ్డినగర్ స్థాపన

ప్రస్థానం







నేటి నుంచి నామినేషన్లు

- ఉదయం 11 గంటలకు నోటిఫికేషన్ జారీ
- నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి
- 11 నుంచి 3 గంటల వరకు స్వీకరణ
- 25 వరకు కొనసాగనున్న ప్రక్రియ



కర్నూలు, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): కందనవోలు గడ్డపై సార్వత్రిక ఎన్నికల పోరు కీలక దశకు చేరుకుంది. గురువారం నుంచి నామినేషన్ల ప్రక్రియ మొదలు కానుంది. ఎన్నికల రిటర్నింగ్ అధికారులు గెజిట్ నోటిఫికేషన్ ప్రకటించి ఉదయం 11 గంటల నుంచి నామినేషన్లను స్వీకరిస్తారు. కర్నూలు పార్లమెంట్ స్థానం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టరు డాక్టర్ జి.సృజన కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ఎంపీ అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. అసెంబ్లీ నియోజకవర్గం ఆర్‌ఓలు ముందుగా నిర్ణయించి ఆఫీసుల్లో ఉదయం 11 గంటల నుంచి 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. ఈ నెల 25వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. ప్రధాన పార్టీలు ఎంపీ సహా ఎమ్మెల్యేల అభ్యర్థులను ఎంపిక చేశారు. నేడు శుభ ముహూర్తాలు ఉండడంతో పలువురు అభ్యర్థులు నామినేషన్లు వేయడానికి సన్నాహాలు చేసుకున్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులు ఒకే సమయంలో ఆర్‌ఓ ఆఫీసుకు చేరకుండా ముందుగానే ఏ సమయంలో రావాలో అనుమతి తీసుకున్నారు.

● నామినేషన్ల స్వీకరణ ఎక్కడ..?:

జిల్లాలో కర్నూలు పార్లమెంట్ సహా కర్నూలు, కోడుమూరు (ఎస్సీ), ఆదోని, ఆలూరు, పత్తికొండ, మంత్రాలయం, ఎమ్మిగనూరు, పాణ్యం నియోజకవర్గాలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఎంపీ అభ్యర్థులు లోక్‌సభ స్థానం రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టరు చాంబరులో, కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థులు కర్నూలు కార్పొరేషన్ కమిషన్ చాంబరులో, కోడుమూరు నియోజకవర్గం అభ్యర్థులు కర్నూలు ఆర్డీఓ ఆఫీసులో, ఎమ్మిగనూరు అభ్యర్థులు స్థానిక తహసీల్దారు కార్యాలయంలో, మంత్రాలయం అభ్యర్థులు స్థానిక తహసీల్దారు ఆఫీసులో, ఆదోని నియోజకర్గం అభ్యర్థులు ఆదోని సబ్ కలెక్టరు చాంబరులో, ఆలూరు అభ్యర్థులు స్థానిక తహసీల్దారు ఆఫీస్, పత్తికొండ అభ్యర్థులు స్థానిక ఆర్డీఓ ఆఫీసులో, పాణ్యం నియోజకవర్గం నుంచి పోటీ చేయాలనుకునే అభ్యర్థులు కర్నూలు జేసీ చాంబరులో రిటర్నింగ్ అధికారి అయిన జేసీ నామినేషన్ పత్రాలు స్వీకరిస్తారు. నామినేషన్ పత్రాలు పూరించడానికి సలహాలు, సూచనలు ఇచ్చేందుకు ప్రతి ఆర్‌ఓ కేంద్రంలో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేశామని జిల్లా ఎన్నికల అధికారులు తెలిపారు.

● 25 ఏళ్లు నిండిన భారత పౌరులై ఉండాలి

పార్లమెంట్, అసెంబ్లీ స్థానాల నుంచి ఎంపీ, ఎమ్మెల్యేలుగా పోటీ చేయాలనుకునే అభ్యర్థులు 25 ఏళ్లు నిండిన భారతీయ పౌరులై ఉండాలి. ఎంపీగా పోటీ చేసే జనరల్ అభ్యర్థులు రూ.25 వేలు, ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు రూ.12,500, అసెంబ్లీ స్థానాల నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసే జనరల్ అభ్యర్థులు రూ.10 వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు అయితే రూ.5 వేలు నగదు లేదా చలానా రూపంలో చెల్లించాల్సి ఉంటుంది.



ఆర్డీవో కార్యాలయం వద్ద

ఫారం-2బీలో నామినేషన్ పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. నామినేషన్ పత్రాలతోపాటు రూ.10 నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్‌పై ఫారం-26 అఫిడవిట్ సమర్పించాలి. క్రిమినల్ కేసులు ఉంటే ఆ వివరాలు అందజేయాల్సి ఉంటుంది. ప్రమాణ పత్రం అందజేయాలి. నామినేషన్ రోజు నుంచి అభ్యర్థులు ప్రత్యేక బ్యాంక్ ఖాతా తెరిచి.. ఆ ఖాతా నుంచే ఎన్నికల ఖర్చులు నిర్వహించాలి. ఖర్చుల వివరాలు సంబంధిత రిటర్నింగ్ అధికారులకు అందజేయాలి.

● అభ్యర్థి వెంట నలుగురే

పార్లమెంట్ సహా అసెంబ్లీ నియోజకవర్గాల్లో గురువారం ఉదయం 11 గంటలకు ఫారం-1 మేరకు రిటర్నింగ్ అధికారులు (ఆర్‌ఓ) గెజిట్ నోటిఫికేషన్ జారీ చేస్తారు. అదే సమయంలో నామినేషన్లు స్వీకరిస్తారు. ఆ మేరకు అన్ని నియోజకవర్గాల్లో ఏర్పాట్లు పూర్తి చేశాం. కర్నూలు పార్లమెంట్ స్థానానికి ఆర్‌ఓ నేనే కావడంతో ఎంపీగా పోటీ చేసే కర్నూలులో నా చాంబర్ (కలెక్టరేట్)లో నామినేషన్లు స్వీకరిస్తాం. అసెంబ్లీ నియోజకవర్గాల ఆర్‌ఓలు తమ ఆఫీసులు, కొన్ని నియోజకవరాల్లో తహసీల్దారు ఆఫీసుల్లో స్వీకరిస్తారు. నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు చేశాం. ఆర్‌ఓలు, ఏఆర్‌ఓలు రెండు దఫాలుగా శిక్షణ ఇచ్చాం. అభ్యర్థులు తమ వెంట నలుగురిని మాత్రమే తీసుకు రావాలి. ఆర్‌ఓ ఆఫీసు నలువైపుల వంద మీటర్ల దూరంలో ఆంక్షలు అమల్లో ఉంటాయి. వాహనాలు అక్కడే ఆపేయాలి. కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశాం.

- డాక్టర్ జి. సృజన, కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి, కర్నూలు



● లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల ఆర్‌ఓల వివరాలు

పార్లమెంట్/అసెంబ్లీ నియోజకవర్గం	ఆర్‌ఓ పేరు	ప్రస్తుత హోదా	నామినేషన్లు స్వీకరించే ఆఫీసు	సెల్ ఫోన్ నంబరు
కర్నూలు పార్లమెంట్	డాక్టర్ జి.సృజన	కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి	కలెక్టర్ చాంబర్	9440290999
కర్నూలు అసెంబ్లీ	ఎ.భార్గవతేజ్	కర్నూలు కార్పొరేషన్ కమిషనర్	కార్పొరేషన్ ఆఫీస్	8106228899
కోడుమూరు (ఎస్సీ)	ఎం.శేషిరెడ్డి	కర్నూలు ఆర్డీఓ	కర్నూలు ఆర్డీఓ ఆఫీస్	9849904163
పత్తికొండ	నాగలక్ష్మి	పత్తికొండ ఆర్డీఓ	ఆర్డీఓ ఆఫీస్	8333989005
ఆదోని	శివనారయణశర్మ	ఆదోని సబ్ కలెక్టర్	సబ్ కలెక్టర్ ఆఫీస్	9849904164
ఎమ్మిగనూరు	టి.చిరంజీవి	ఎన్‌హెచ్ ఎస్.డిప్యూటీ కలెక్టర్	ఎమ్మిగనూరు తహసీల్దారు ఆఫీస్	9849587489
మంత్రాలయం	ఎ.మురళి	హంద్రీనీవా ఎస్.డిప్యూటీ కలెక్టర్	మంత్రాలయం తహసీల్దార్ ఆఫీస్	8121965442
ఆలూరు	డి.రామునాయక్	హంద్రీనీవా-4 ఎస్.డిప్యూటీ కలెక్టర్	ఆలూరు తహసీల్దారు ఆఫీస్	9849228338
పాణ్యం	నారపురెడ్డి మౌర్య	కర్నూలు జేసీ	కర్నూలు జేసీ చాంబర్ (కలెక్టరేట్)	8978840011

కర్నూలు ఓటర్లు 2,96,097

- నగర పాలక సంస్థ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ
- 100 మీటర్ల దూరంలో బారికేడ్ల ఏర్పాటు



కర్నూలు(న్యూసిటీ), ఏప్రిల్ 17: సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల సమయం వచ్చేసింది. గురువారం నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇందుకోసం అధికారులు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు. 137-కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసే అభ్యర్థులు నగర పాలక సంస్థ కార్యాలయంలో నామినేషన్ వేయాల్సి ఉంటుంది. 2011 ప్రకారం నియోజకవర్గంలోని 33 వార్డుల్లో 258 పోలింగ్ కేంద్రాల్లో 2,96,097 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 1,46,685 పురుష ఓటర్లు ఉండగా.. 1,49,412 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఎన్నికల విధుల కోసం ప్రస్తుతం 1550 మందిని నియమించారు. ఈనెల 25వతేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు మాత్రమే నామినేషన్లకు అనుమతి ఉంటుంది. సెలవురోజులు, ఆదివారం నామినేషన్లు స్వీకరించరు. 26న నామినేషన్‌ల పరిశీలన అనంతరం 29న అభ్యర్థుల విత్‌డ్రా చేసుకోవాలంటే మధ్యాహ్నం 3గంటల్లోగా చేసుకోవాలి.

● ఐదుగురికే అనుమతి

అసెంబ్లీ స్థానానికి నామినేషన్ వేసే అభ్యర్థితోపాటు మరో నలుగురికి మాత్రమే లోపలికి అనుమతి ఉంటుంది. అభ్యర్థి వెంట గన్‌మెన్లు ఉంటే వారి వద్ద ఉన్న ఆయుధాలను బయటే ఉంచాల్సి ఉంటుంది. అభ్యర్థి వెంట వచ్చిన ప్రజలు, వాహనాలు వంద మీటర్ల దూరంలో ఉండాలి. ఇప్పటికే నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద వద్ద బారికేడ్లు ఏర్పాట్లు చేశారు.

● మూడు చెక్‌పోస్టుల ఏర్పాటు

కర్నూలు నియోజకవర్గం సరిహద్దులో మొత్తం మూడు చోట్ల ఎన్నికల అధికారులు చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. వాహనాల్లో వచ్చే మద్యం, డబ్బు, కానుకలు తదితర వాటిని తనిఖీ కోసం సుంకేసుల రోడ్డులోని కార్తీక్ హాస్పిటల్, జొహరాపురం-కేసీ కెనాల్ వద్ద వై.జంక్షన్, నంద్యాల చెక్‌పోస్టు వద్ద చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. అందులో ఎస్‌ఎస్‌టీ టీమ్‌లు తనిఖీలు చేస్తుంటాయి. వీరంతా మూడు షిఫ్టుల్లో విధులు నిర్వహిస్తారు. వీరితో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో టీమ్, ఎన్‌సీసీ, ఏఈవో, అకౌంటెంట్ టీమ్ వంటి ఏడు రకాల బృందాలు నిరంతరం పర్యవేక్షణ చేస్తుంటాయి.

నామినేషన్ కేంద్రాల వద్ద భద్రత పరిశీలన

- స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద నిరంతరం గస్తీ
- సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి
- ఎస్పీ కృష్ణకాంత్



నామినేషన్ల నిబంధనలు

నామినేషన్ కేంద్రాల వద్ద 144 సెక్షన్

SECTION 144

● ఎన్నికల షెడ్యూల్ ఇలా

● నోటిఫికేషన్	: ఏప్రిల్ 18
● నామినేషన్ల స్వీకరణకు ఆఖరు	: ఏప్రిల్ 25
● నామినేషన్ పరిశీలన	: ఏప్రిల్ 26
● ఉపసంహరణకు ఆఖరు	: ఏప్రిల్ 29
● ఓటర్ల తీర్పు (పోలింగ్)	: మే 13
● ఓట్ల లెక్కింపు	: జూన్ 4

నిబంధనలు పాటించండి



మాట్లాడుతున్న కలెక్టర్ సృజన

ఒకే వ్యక్తికి రెండు నియోజకవర్గాల్లో ఓటు..

తొలి రోజే నామినేషన్‌కు సిద్ధమైన బీవీ, బుట్టా



బైండోవర్ చేస్తారు

ఉల్లంఘిస్తే భారీ జరిమానా



ఓటమి భయంతోనే జగన్ గులకరాయి డ్రామా

● టీడీపీ రాయలసీమ జోనల్ ఇన్‌చార్జి వైకుంఠం ప్రభాకర్ చౌదరి



ఏ ఫారం, బీ ఫారం అంటే..

ఆరిఫ్ భాయ్.. ఆప్‌కి చాయ్ సూపర్







వైసీపీని వీడి టీడీపీలోకి...



సైనికుల్లా పనిచేయాలి

- శ్రీశైలం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి
- అభివృద్ధిని పట్టించుకోలేదని ఎమ్మెల్యే శిల్పాపై ఆగ్రహం
- టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు


వెలుగోడు: టీడీపీలో చేరిన యువతతో బుడ్డా



ఆత్మకూరు: టీడీపీలో చేరిన మూడో వార్డు కౌన్సిలర్ యూనస్, శ్రీపతిరావుపేట ఉప సర్పంచ్ మధుయాదవ్ తదితరులు

వెలుగోడు, ఏప్రిల్ 17: టీడీపీ నాయకులు కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే, శ్రీశైలం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి పిలుపునిచ్చారు. శిల్పా ముఖ్య అనుచరుడు వేల్పుల రవితో పాటు 30 కుటుంబాలు బుధవారం వేల్పనూరులోని బుడ్డా స్వగృహంలో టీడీపీలో చేరారు. మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం, అమీర్ అలీఖాన్, బుడ్డన్న, లాయర్ రవి ఆధ్వర్యంలో బుడ్డా సమక్షంలో టీడీపీల చేరారు. అలాగే వెలుగోడులోని లక్ష్మీనగర్‌కు చెందిన అల్లురెడ్డి, కాశి రెడ్డి, చెంచి రెడ్డి, వేణు రెడ్డి, లోకేష్. శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వేల్పనూరులో టీడీపీలో చేరారు. అలాగే గట్టు తండాకు చెందిన చంద్రునాయక్ శివనాయక్‌తో పాటు మరో ఐదు కుటుంబాలు మాండ్ర శంకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వేల్పనూరులో బుడ్డా సమక్షంలో టీడీపీలో చేరారు. గుంత కందాల గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు గాండ్ల శివన్న, శ్రీనివాసులు, పెద్ద తిరుపాలు ఆధ్వర్యంలో దేవదాసు, పుల్లయ్యతో పాటు మరో 10 కుటంబాలు వేల్పనూరులో టీడీపీ చేరారు. వెలుగోడ పట్టణంలో రఫి, సమీర్, మరో 20 కుటంబాలు టీడీపీలో చేరాయి. అనంతరం బుడ్డా మాట్లాడుతూ గురువారం నామినేషన్ కార్యక్రమానికి తరలి రావాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరూ టీడీపీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

ఆత్మకూరు: వైసీపీ పాలనలో ముస్లిం మైనారిటీలకు ఎంతో ద్రోహం చేశారని శ్రీశైలం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి మండి పడ్డారు. ఆత్మకూరు మున్సిపాలిటీలో మూడో వార్డు కౌన్సిలర్ యూనస్‌తో సహా సుమారు 50 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలోకి చేరాయి. బుడ్డా మాట్లాడుతూ దుకాన్ మకాన్, దుల్హన్ పథకం, విదేశీ విద్య, షాదీఖానా నిర్మాణాం, హజ్‌యాత్రకు చేయూత, రంజాన్ తోఫా, మైనార్టీ కార్పొరేషన్ రుణాల పంపిణీ, ఇమామ్, మోజన్‌లకు వేతనాలు, ఇళ్ల పట్టాలు, గృహ నిర్మాణాలు, ఇలా అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత టీడీపీదేనని గుర్తుచేశారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆయా పథకాలన్నింటినీ రద్దు చేసిందని మండిపడ్డారు. ఐదేళ్లలో ఎమ్మెల్యే శిల్పా చెప్పుకోదగ్గ అభివృద్ధి ఏమిచేయలేదని, అలాంటి వారికి ఓట్లు ఎందుకు వేయాలని ప్రశ్నించారు. ఎక్కడి నుంచో వలస వచ్చిన శిల్పాకు ఇక్కడి ప్రజల కష్టాలు తెలియవని, తాను పక్కనే ఉన్న వేల్పనూరు బిడ్డనని ఏకష్టం వచ్చినా ఇక్కడి ప్రజలకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. టీడీపీ మండల, పట్టణాధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి, వేణుగోపాల్, టీడీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు కలీముల్లా, రాష్ట్ర కార్యదర్శి నాగూర్‌ఖాన్, నాయకులు ముత్తు, రేడియం నూర్, నబిరసూల్ తదితరులు ఉన్నారు.

- వైసీపీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు యూనస్‌బాషా సోదరులు, ఏఆర్ గ్రానైట్స్ యజమాని రసూల్‌బాషాతో పాటు 40కుటుంబాలు, శ్రీపతిరావుపేట గ్రామ ఉపసర్పంచ్ మధుయాదవ్, గ్రామ వలంటీర్ స్వామితో పాటు పలువురు టీడీపీలో చేరారు. అదేవిధంగా ఇందిరేశ్వరం గ్రామానికి చెందిన పలు కుటుంబాలు, సిద్ధాపురం గ్రామానికి చెందిన 15 కుటుంబాలు వైసీపీని వీడిలోకి చేరారు. ఆత్మకూరులోని వెంగళరెడ్డి కాలనీకి చెందిన వైసీపీ నాయకులు, మాజీ ఎంపీటీసీ మోమిన్ ముస్తఫా ఆధ్వర్యంలో భారీగా టీడీపీలోకి చేరారు.

'నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి'

బండిఆత్మకూరు: శ్రీశైలం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టీడీపీ సీనియర్ నాయకులు కంచర్ల సురేష్‌రెడ్డి, మనోహర్‌చౌదరి, బుడగజంగాల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తాటికొండ బుగ్గరాముడు, మహేశ్ పిలుపునిచ్చారు. బుధవారం వారు మాట్లాడుతూ గురువారం మధ్యాహ్నం 12.30 గంటలకు ఎమ్మెల్యే అభ్యర్థిగా బుడ్డా రాజశేఖరరెడ్డి నామినేషన్ వేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి తారక రామారావు, బాలకృష్ణ అభిమానులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద పెత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం గౌడ్ సెంటర్‌లో బహిరంగ సభ ఉంటుందని తెలిపారు.

వైసీపీ పాలనలో బీసీలకు అన్యాయం: జయసూర్య


కడుమూరులో మాట్లాడుతున్న జయసూర్య

మిడుతూరు, ఏప్రిల్ 17: వైసీపీ పాలనలో బీసీలకు, ముస్లింలకు అన్యాయం జరిగిందని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గిత్తా జయసూర్య ఆరోపించారు. మండలంలోని కడుమూరు గ్రామంలో బుధవారం జయహో బీసీ సదస్సు మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, సురేంద్రనాథ రెడ్డి, ఇద్రుస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ సీనియర్ నాయకుడు మాండ్ర లింగా రెడ్డి, గిత్తా జయసూర్య హాజరయ్యారు. జయసూర్య మాట్లాడుతూ టీడీపీ వస్తే మిడుతూరు మండలానికి ఎత్తి పోతుల వస్తుం దని హామీ ఇచ్చారు. మాండ్ర లింగారెడ్డి మాట్లాడుతూ బీజేపీ పొత్తు వల్లా ముస్లిం సోదరులకు ఎలాంటి నష్టం వాటిల్లదని తెలియజేశారు. కడుమూరుకు చెందిన పుల్లన్న, గుడిపాడు గ్రామానికి చెందిన శ్రీను, మహేష్ టీడీపీలో చేరారు. జనసేన నాయకులు రవి కుమార్, సంపత్, టీడీపీ నాయకులు సర్వోత్తమ రెడ్డి, శివరామి రెడ్డి, సుధాకర్, రవీంద్రబాబు, సోఫీసాహెబ్, ప్రసాద్ రెడ్డి, గిరీశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరు: పట్టణంలోని సీఎస్ఐ పాలెంలో అయ్యారాజు, జయన్న, ఎర్రన్న, రవి ఆధ్వర్యంలో ఎన్నికల శంఖారావం నిర్వహించారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జయసూర్య, మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, వార్డు ఇన్‌చార్జిలు ముర్తుజావలి, జాకీర్ హుస్సేన్, రవీంద్ర, రవి పాల్గొన్నారు.

కమనీయం.. సీతారాముల కల్యాణం

- వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు
- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
- అన్నదానం చేసిన నిర్వాహకులు

శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణం కన్నుల పండువగా జరిగింది. శ్రీరామ నవమిని పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఆలయాలు కిటకిటలాడాయి. అలాగే రామనామ స్మరణతో మార్మోగాయి. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అలాగే భక్తులకు పానకం పంపిణీ చేశారు. ఉత్సవమూర్తులకు గ్రామోత్సవం నిర్వహించారు.


బండిఆత్మకూరులో సీతారాముల కల్యాణం


పాములపాడు మండలంలోని కాంతినిలయం గ్రామంలో..


పగిడ్యాలలో..


జూపాడుబంగ్లా : 80బన్నూరులో సీతారాముల వేషధారణ


మిడుతూరు: సుంకేసుల గ్రామంలో..



నంద్యాల(కల్చరల్): నంద్యాలలో సంజీవనగర్ రామాలయంలో మాంగళ్యాన్ని చూపుతున్న అర్చకుడు, వేడుకల్లో పాల్గొన్న భక్తులు


వెలుగోడులో పానకం పంపిణీ


నందికొట్కూరులో..


మహానందిలో కోదండరామ స్వామి గ్రామోత్సవం


ఆత్మకూరులో పల్లకీ ఉత్సవం


కొత్తపల్లిలో..


పాణ్యంలో..


గడివేములలో..


ఆత్మకూరు(రూరల్): కరివేన గ్రామంలో..


గోస్పాడులో..

వలంటీర్లు రాజీనామా

ఆత్మకూరు, ఏప్రిల్ 17: ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో బుధవారం 73 మంది రాజీనామాలు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ హరిప్రసాద్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డుల్లో మొత్తం 247 మంది వాలంటరీలు ఉండగా ఇప్పటివరకు 119 మంది రాజీనామాలు చేశారని చెప్పారు. బుధవారం ఒక్కరోజే 73 మంది వార్డు వలంటీర్లు రాజీనామా చేసినట్లు వివరించారు. ఇదిలావుంటే ఎన్నికల సమీపిస్తున్న వేళ వైసీపీకి అనుకూలంగా ప్రచారం చేయించు కోవాలన్న ఉద్దేశంతోనే వార్డుల వారీగా ఆ పార్టీ నాయకులు వలంటీర్లు బలవంతపు రాజీనామాలు చేయిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రత్యేకించి ప్రజల వద్దకు వలంటీర్లు పంపించి ప్రలోభాలకు గురి చేయించే ప్రయత్నం చేయించడమే కాకుండా టీడీపీపై తప్పుడు ప్రచారం చేయించేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ఏదిఏమైనా.. ఇంతకాలం ప్రభుత్వం నుంచి గౌరవ వేతనాలు తీసుకుంటూ నేడు వైసీపీకి అనుకూల ప్రచారం చేసేందుకు వలంటీర్లు మూకుమ్మడి రాజీనామాలు చేయడంపై ప్రజలు మండిపడుతున్నారు.

వడదెబ్బతో ఉపాధి కూలీ మృతి


ఏసేపు (ఫైల్)

పగిడ్యాల, ఏప్రిల్ 17: మండలంలోని పాతముచ్చుమర్రి గ్రామానికి చెందిన బొల్లెద్దుల ఏసేపు (41) అనే ఉపాధి కూలీ బుధవారం వడదెబ్బతో మృతి చెందాడు. ఏసేపు గ్రామ సమీపంలోని కెసీ కాలువ వద్ద జరుగు తున్న ఉపాధి పనులకు ఉదయం వెళ్లాడు. ఎండ తీవ్రత వల్ల పని ప్రదేశంలో తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో తోటి కూలీలు ఆటోలో నందికొట్కూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లారు. అక్కడ వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య సుజాత, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

సాక్షి గణపతికి అభిషేకం

శ్రీశైలం, ఏప్రిల్ 17: శ్రీశైలం మహాక్షేత్రంలో బుధవారం సాక్షి గణపతి స్వామికి విశేష అభిషేకం, పూజలు నిర్వహించారు. అభిషేకాన్ని పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, కలశోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో అభిషేకాన్ని జరిపి మహా మంగళ హారతులు ఇచ్చారు. అలాగే జ్వాలావీరభద్ర స్వామికి ప్రదోషకాలంలో విశేష అభిషేకం, పూజలు నిర్వహించింది.

ఉచ్చులో చిక్కిన ఎలుగుబంటి?

వెలుగోడు, ఏప్రిల్ 17: వెలుగోడు నల్లమల అటవీ ప్రాంతంలో ఓ ఎలుగుబంటి వేటగాళ్ల ఉచ్చులో పడినట్లు తెలిసింది. ఆ ఎలుగుబంటి ఉచ్చులతో సహా అటవీ ప్రాంతంలో అరుస్తూ తిరుగుతున్నట్లు సమాచారం. ఎండ వేడిమికి తాళలేక అరుస్తూ నీరసించి తిరుగుతున్నట్లు తెలిసింది. ఈ విషయంపై అటవీశాఖ అధికారి ఎంఎ ఖాన్‌ను వివరణ కోరగా తమకు కూడ సమాచారం రావడంతో ఆ విషయాన్ని నిర్ధారించేందుకు సిబ్బందితో తనిఖీ చేపట్టామని వివరించారు

'సీపీఎస్‌ను రద్దు చేసే పార్టీకే మద్దతు'

నంద్యాల (నూనెపల్లె), ఏప్రిల్ 17: ఉద్యోగ ఉపాధ్యాయుల సీపీఎస్‌ను రద్దుచేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించే పార్టీకే తమ మద్దతు ఉంటుందని ఎస్టీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగరాజు, రామకృష్ణ అన్నారు. బుధవారం నంద్యాలలోని స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత ఎన్నికల ముందు జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే వారం రోజుల్లో సీపీఎస్‌ను రద్దు చేస్తామని చెప్పి మోసం చేశారని ధ్వజమెత్తారు. నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

వెలుగోడు, ఏప్రిల్ 17: వెలుగోడు మండలంలోని అబ్దుల్లాపురం గ్రామానికి చెందిన ఇద్దరు యువతుల వివాహాలకు ఆ గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు విజయ డైరీ బోర్డు డైరెక్టర్ రఘుస్వామిరెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. గ్రామానికి చెందిన ఇద్దరు యువతులకు ఒక్కొరికి రూ.5 వేలు చొప్పున ఆర్థిక సాయం అందజేశారు.

సీతారాముల కల్యాణానికి రాజకీయ గ్రహణం

- కె. బొల్లవరం గ్రామంలో వివాదం

గడివేముల, ఏప్రిల్ 17: శ్రీరామనవమి వచ్చిందంటే గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంటుంది. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాల్లో మునిగి తేలుతారు. శ్రీరామ, అంజనేయ ఆలయాలను ప్రత్యేకంగా అలంకరిస్తారు. సీతారాములకు శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహిస్తారు. లోకమంతా శ్రీరాముల వారి కల్యాణం తిలకిస్తోంటే మండలంలోని కె. బొల్లవరం గ్రామంలో మాత్రం రాములవారి కల్యాణానికి రాజకీయ గ్రహణం పట్టింది. రాజకీయ నాయకుల మధ్య ఆధిపత్యపోరుతో సీతారాముల కల్యాణం జరగలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాలు తెలుసుకోడానికి ఆలయ ఈవో సెల్‌ఫోన్ స్విచ్ఛాఫ్ వచ్చింది. కె. బొల్లవరం గ్రామంలో స్వామి వారి కల్యాణం జరగకపోవడంపై జిల్లా దేవదాయశాఖ అధికారి మోహన్‌ను వివరణ కోరగా.. కారణాలు తెలుసుకోవడానికి ప్రయత్నించామని, ఈవో సెల్‌ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తోందని తెలిపారు.

సోదరుడిపై విల్లంబుతో దాడి


ఈదన్న వీపులో దిగిన విల్లంబు

వెలుగోడు, ఏప్రిల్ 17: వెలుగోడు పట్టణంలోని చెంచు గూడెంలో అన్నదమ్ముళ్ల ఘర్షణలో విల్లంబుతో దాడి చేసిన ఘటన చోటు చేసుకుంది. గూడేనికి చెందిన ఈదన్నపై తన సోదరుడు, విల్లంబుతో దాడి చేయగా విల్లంబు వీపులో దిగి తీవ్రంగా రక్త స్రావమైంది. వెంటనే బాధితుడ్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు అందించారు. మెరుగైన వైద్యం కోసం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

డోన్

డోన్, ఆళ్లగడ్డ, బనగానపల్లె

హుసేనాపురం వాసులు టీడీపీలో చేరిక



టీడీపీలో చేరిన వారితో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి

బనగానపల్లె, ఏప్రిల్ 17: మండలంలోని హుసేనాపురం గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు బుధవారం టీడీపీలో చేరారు. టీడీపీ నాయకులు షేక్ జహంగీర్ బాషా, షేక్ మహబూబ్ బాషాల ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన గడ్డం జాఫర్‌హుసేన్, నూర్‌అహమ్మద్, మహమ్మద్‌రఫీ, ముల్లాసలాం, తదితరులు టీడీపీలో చేరారు. వీరికి బీసీ జనార్దన్‌రెడ్డి టీడీపీ కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. టీడీపీలో చేరిన నేతలకు సముచిత స్థానం కల్పిస్తామని బీసీ తెలిపారు. వైసీపీ విధానాలు నచ్చక టీడీపీలో చేరినట్లు పార్టీలో చేరిన వారు తెలిపారు.

టీడీపీ విజయానికి కృషి చేయాలి: బైరెడ్డి శబరి



టీడీపీ నాయకులతో మాట్లాడుతున్న బైరెడ్డి శబరి

బేతంచెర్ల, ఏప్రిల్ 17: టీడీపీ విజయానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని నంద్యాల పార్లమెంటు ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి అన్నారు. బుధవారం టీడీపీ మండల కన్వీనర్ ఉన్నం ఎల్లనాగయ్య మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మండలంలో ప్రస్తుత రాజకీయ పరిణామాల గురించి వారితో చర్చించారు. కార్యక్రమంలో బుక్కాపురం లక్ష్మన్న, శ్రీనివాసులు, సిమెంటునగర్ రాముడు, వాసు, వెంకటేశ్వర్లు, రాజు, అంబాపురం చంద్రశేఖర్, సురేంద్రనాథ్ రెడ్డి, గూటుపల్లె ఉన్నం శేఖర్, మోహన్ రెడ్డి, రహిమాన్‌పురం వెంకటేశ్‌గౌడు, నాగమల్లకుంట్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సాయం

బనగానపల్లె రూరల్, ఏప్రిల్ 17: మండలంలోని యాగంటిపల్లె గ్రామానికి చెందిన మల్లి అనే యువకుడికి టీడీపీ నాయకుడు, గ్రామ ఉపసర్పంచ్ బండి మౌళీశ్వరరెడ్డి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. గ్రామానికి చెందిన చిన్నస్వామి కుమారుడు మల్లికి వారం రోజుల క్రితం విద్యుదాఘాతానికి గురై కుడి చేయికి తీవ్ర గాయమైంది. విషయం తెలుసుకున్న ఉప సర్పంచ్ బండి మౌళీశ్వరరెడ్డి బుధవారం చిన్నస్వామి ఇంటి వద్దకు వెళ్లి మల్లిని పరామర్శించి వైద్యం కోసం రూ.10 వేల నగదు అందజేశారు. టీడీపీ నాయకులు బోరెడ్డి మల్లేశ్వర్ రెడ్డి, సోమన్న గారి మహేశ్వరరెడ్డి, నంద్యాల నాగేశ్వరరెడ్డి, పుట్లూరి చంద్రహాస్ రెడ్డి, యామ విశ్వనాథరెడ్డి, బండి సంతోష్ రెడ్డి, యామ శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ హయాంలోనే నందవరం అభివృద్ధి

బనగానపల్లె రూరల్, ఏప్రిల్ 17: తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే నందవరం గ్రామం అభివృద్ధి చెందిందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు, నందవరం చౌడేశ్వరిదేవి ఆలయ మాజీ చైర్మన్ పీవీ కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం నందవరంలో పీవీ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పీవీ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె ఎమ్మెల్యేగా బీసీ జనార్ధన్‌రెడ్డి ఉన్న సమయంలో నందవరం గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పొలాలకు రహదారి సౌకర్యం, చౌడేశ్వరిదేవి ఆలయ అభివృద్ధి ఇలా ఎన్నో కార్యక్రమాలు చేశామన్నారు.

'టీడీపీ వెంటే బీసీలు'

ఉయ్యాలవాడ, ఏప్రిల్ 17: మండలంలోని బీసీలు అధికంగా టీడీపీ వెంటే ఉన్నారని ఆ పార్టీ నాయకుడు భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆర్.జంబులదిన్నె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వెంకటస్వామి, రాజు, శ్రీను, శివాంజనేయులు, నాగేషు, పెద్దక్రిష్ణయ్య, చిన్నరాముడు, శివాంజనేయులతో పాటు లక్ష్మీనర్సిరెడ్డి, గడ్డం సుధాకర్ రెడ్డి, అట్ల రాజారెడ్డి, క్రిష్టారెడ్డి మరో 40 మంది బెస్త కులాల వారు పార్టీలో చేరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వంకలోకి దూసుకెళ్లిన లారీ

కొలిమిగుండ్ల రూరల్, ఏప్రిల్ 17: మండలంలోని ఇటిక్యాల సమీపంలో ఏస్సీ పాలిషింగ్ యూనిట్‌కు ఎదురుగా ఐసర్ లారీ అదుపు తప్పి వంకలోకి దూసుకెళ్లింది. ఆ సమయంలో ఎదురుగా ఎటువంటి వాహనాలు రాకపోవడంతో ప్రమాదం తప్పిందని స్థానికులు చెప్పారు. తాడిప్రతి నుంచి కోవెలకుంట్లకు వెళ్తున్న లారీ ఇటిక్యాల వద్దకు రాగానే ఒక్కసారిగా రాంగ్ రూట్లోకి వచ్చి, వంక వైపు దూసుకెళ్లింది. ఈఘటనలో డ్రైవర్ నాగయ్యకు స్వల్ప గాయాలు కావడంతో ఆసుప్రతికి తరలించారు.

అక్రమంగా మట్టి తవ్వకాలు

రుద్రవరం, ఏప్రిల్ 17: రాత్రి అయితే చాలు మట్టి తవ్వకాలు ప్రారంభమవుతాయి. రుద్రవరం పెద్దరాజుచెరువులో బుధవారం రాత్రి ఎక్స్‌కవేటర్‌తో మట్టి తవ్వకాలు అక్రమంగా చేపట్టి తరలిస్తున్నారు. ఎలాంటి అనుమతి లేకుండా రవాణా చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పేదలు మట్టి తోలుకోవాలంటే అన్ని శాఖల నుంచి అనుమతులు కావాలని, అయితే అధికారంలో ఉన్నవారికి అవసరం లేదా? అని పలువురు వాపోతున్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం

డోన్(రూరల్), ఏప్రిల్ 17: డోన్ పట్టణంలోని పాతపేట శ్రీరాములోరి ఆలయంలో శ్రీరామనవమిని పురస్కరించుకుని సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. ఈ వేడుకల్లో కేవీఎస్ హాస్పిటల్ అధినేత కోట్రికే శ్రీధర్ దంపతులు పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త హరికిషణ్ కోట్రికే హరికిషణ్ ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణం జరిగింది. పట్టణంలోని పాతపేట రాముల ఆలయంలో శ్రీరామనవమి వేడుకల్లో డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ పాల్గొని పూజలు చేశారు. అలాగే పట్టణంలోని లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీమన్నారాయణ కల్యాణం వైభవంగా జరిగింది. ఆలయంలో ముత్యాల తలంబ్రాలతో శ్రీరామ అనే పదంతో అమర్చిన అక్షరాలు భక్తులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డోన్ టీడీపీ నాయకులు ఓంప్రకాష్ పాల్గొన్నారు.

బనగానపల్లె: మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం శ్రీరామనవమిని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో సీతారాముల కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. భక్తుల సమక్షంలో పూజారి ఆనంద ప్రసాద్ ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణం జరిగింది. సీతమ్మ తరపున నూకల విజయకుమార్, నూకల వాసంతి దంపతులు, శ్రీరాముడి తరఫున సోమశేఖర్, స్వర్ణ దంపతులు పాల్గొన్నారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. ఎస్ఆర్‌బీసీ కాలనీలోని సాయిబాబా ఆలయంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా చందనోత్సవం నిర్వహించారు.

బేతంచెర్ల: నంద్యాల రహదారిలోని పలక చింతామణి ఆంజనేయస్వామి ఆలయంలో సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. అలాగే కొలుములపల్లి రస్తాలోని ఆంజనేయస్వామి ఆలయం ప్రాంగణంలో సీతారాముల కల్యాణాన్ని నిర్వహించారు. మండలంలోని కొలుములపల్లె, ఆర్.బుక్కాపురం తదితర గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

● శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సీతారామ కల్యాణోత్సవం అమ్మవారిశాలలో ఆర్యవైశ్యులు ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణంలోని అమ్మవారిశాలలో ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్, వనిత క్లబ్ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కందగడ్డల మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి శేషమోహన్, జిల్లా కార్యదర్శి సతీష్ కుమార్, గుంతా వెంకట సుబ్బయ్య, గోప్తా, కోశాదికారి మధు పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల: మండల కేంద్రమైన కొలిమిగుండ్లలోని సీతరామస్వామి ఆలయంలో ధర్మకర్త మారికె నరసింహులు ఆధ్వర్యంలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పురోహితులు ఆలూరి నరసింహ ప్రసాద్ సీతరాములకు కళ్యాణం నిర్వహించారు.

కొలిమిగుండ్ల రూరల్: మండలంలోని బెలుం, మదనంతపురం, అంకిరెడ్డిపల్లి, కనకాద్రిపల్లె, కల్వటాల, ఎర్రగుడి, గొర్విమాను పల్లె, హనుమంతగుండం, మీర్జాపురం తదితర గ్రామాల్లోని రామాలయాల్లో సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. అంకిరెడ్డి పల్లె, మదనంతపురం గ్రామాల్లో సీతారామ లక్ష్మణుల విగ్రహాలను పల్లకిలో ఉంచి ఊరేగించారు.

అవుకు: శ్రీరామనవమి సందర్భంగా అవుకు పట్టణంలోని రాజావీధి, మార్కెట్ వీధి, అమ్మవారిశాల వీధి, గంగపుత్రుల కాలనీ, కొండమీది వీధి, బుడగ జంగాల కాలనీలో వెలసిన సీతారాముల ఆలయాల్లో అర్చకులు స్వామివార్లకు పూజలు చేశారు. భక్తులు ఆలయాలకు తరలివచ్చి సీతారాములకు పూజలు చేశారు. ఆలయాల వద్ద ఉట్టికొట్టుడు, స్తంభం పాకుడు, కబడ్డీ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

సంజామల: మండల కేంద్రమైన సంజామల తోట వీధిలో వెలసిన కోదండ రాముల వారికి ఉదయం ప్రజలు పూజలు చేశారు. ఆలయాల్లో సీతారాముల కళ్యాణం జరిపించారు. గ్రామ పెద్దలు రఘురామయ్య, బండారు క్రిష్ణమూర్తి స్వామివారి కళ్యాణం వైభవంగా జరిపించారు.

కోవెలకుంట్ల: మండలంలోని గుళ్ళదుర్తి గ్రామంలోని సీతరామ ఆశ్రమంలో సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. హుసల వీధిలో శ్రీరామ ఆలయంలో ప్రజలు సీతరాముల కళ్యాణం నిర్వహించారు. వీటితోపాటు సొదరదిన్నె, అమడాల, గుంజలపాడు, వెలగటూరు , బిజినవేముల ,వల్లంపాడు, రేవనూరు, లింగాల, కలుగోట్ల, పొట్టిపాడు గ్రామాల్లో ప్రజలు శ్రీరామ నవమి పండుగను ఘనంగా జరుపుకున్నారు. కోవెలకుంట్ల పట్టణంలోని గాంధీనగర్‌లో వెలసిన శ్రీరామ ఆలయంలో సీతారాముల కల్యాణానికి హాజరైన మహిళలకు కుంకుమ, పసుపు, గాజులు, ముత్యాలు దేవి జ్యూవెలర్స్ అధినేత పెండేకంటి సుబ్రహ్మణ్యం సతీమణి విజయలక్ష్మి చేతుల మీదుగా అందరికీ అందజేశారు.

ఉయ్యాలవాడ: మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. హరివరం, సర్వాయిపల్లె, ఉయ్యాలవాడలోని రామాలయంలో ప్రధాన అర్చకుడు సురేష్‌శర్మ ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణం జరిపించారు. ఎంపీడీవో రఘురామ్ దంపతులు స్వాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆర్.జంబులదిన్నె గ్రామంలోని మెట్ట వద్ద వెలసిన ఆంజనేయస్వామికి అర్చకడు కీర్తి లక్ష్మణస్వామి స్వామివారికి పూజలు చేశారు. అర్చకులు రవిశర్మ, మోహనకృష్ణ పాల్గొన్నారు.

అహోబిలంలో అభిషేకం

నంద్యాల, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): అహోబిలం లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో శ్రీరామనవమి పండుగను పురష్కరించుకొని వేదపండితులు సీతారామలక్ష్మణ సమేత హనుమంతు ఉత్సవ విగ్రహాలకు అభిషేకం నిర్వహించారు. ముందుగా సీతారామలక్ష్మణ, హనుమంతు ఉత్సవ విగ్రహాలను వేకువజామున్నే విశేషంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.

శిరివెళ్ల: మండలంలోని గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలను ప్రజలు బుధవారం వైభవంగా జరుపుకొన్నారు. యర్రగుంట్ల రామాలయంలో ఉత్సవాల్లో భాగంగా గ్రామానికి చెందిన ఓనమాల సీతారామయ్య, నుగ్గు సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు ఉభయదారులుగా వ్యవహరించగా సీతారాముల ఉత్సవమూర్తులకు అర్చకులు కల్యాణం నిర్వహించారు. వెంకటాపురం, గోవిందపల్లె, కోటపాడు తదితర గ్రామాల్లో స్వామి అమ్మవార్ల కల్యాణం, భక్తులకు పానక, పందేరం, అన్నదాన వితరణ నిర్వహించారు.

రుద్రవరం: మండలంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా బుధవారం కన్నులపండువలా సీతారామ కల్యాణం నిర్వహించారు. తువ్వపల్లె, రుద్రవరం, లింగందిన్నె గ్రామ సమీపంలోని భజనపల్లె, దక్షిణకొట్టాల, మందలూరు గ్రామాల్లో సీతారామల కల్యాణం నిర్వహించారు. తువ్వపల్లెలో మాజీ జడ్పీటీసీ, టీడీపీ మండల కన్వీనర్ ఎల్‌వీ రంగనాయకులు, ప్రమీలమ్మ దంపతుల ఆధ్వర్యంలో కల్యాణం నిర్వహించారు.

దొర్నిపాడు: మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం శ్రీరామ నవమి పురష్కరించుకొని సీతారాముల కల్యాణం కమణీయంగా జరిగింది. రామచంద్రాపురం, దొర్నిపాడు, భాగ్యనగరం, క్రిష్టిపాడు, అమ్మిరెడ్డినగర్, చాకరాజువేముల తదితర గ్రామాల్లోని ఆలయాల్లో సీతారాము కల్యాణం వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులకు అర్చకులు పానక పందారం అందజేశారు.

చాగలమర్రి: మండలంలోని చింతలచెరువు, కొలుములపేట, చిన్నవంగలి, మూడురాళ్లపల్లె, చాగలమర్రి గ్రామాల్లో సీతారాములకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. సీతారాముల పల్లకితో ఊరేగింపు చేశారు. ఆయా దేవాలయాల వద్ద భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

● చాగలమర్రి గ్రామంలోని భూమా నగర్‌లో నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బుధవారం సీతారాముల కల్యాణం కమనీయంగా సాగింది. సీతారాముల కల్యాణాన్ని వేద పండితులు నిర్వహించారు. పెళ్లి చదివింపులు చదివించారు.

ప్యాపిలి: పట్టణంలో శ్రీరామనవమి పండగను పురస్కరించుకొని పట్టణంలో సీతారాముల కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బండగేరి, కిందిగేరి రామాలయాల్లో ఈ ఉత్సవాన్ని నిర్వహించారు.



బేతంచెర్లలో సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు



అహోబిలంలో సీతారామలక్ష్మణ సమేత హనుమంతు ఉత్సవ విగ్రహాలకు అభిషేకం చేస్తున్న వేదపండితులు



ప్యాపిలిలో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న భక్తులు



రుద్రవరం మండలం తువ్వపల్లెలో..



చాగలమర్రి భూమా నగర్‌లో..



డోన్ పాతపేట రాముల ఆలయంలో..



కొలిమిగుండ్ల మండలం మదనంతపురంలో..



బనగానపల్లెలో..



కోవెలకుంట్లలో..



పూజలందుకున్న సీతారాములు



అవుకులో..




ఉయ్యాలవాడలో మంగళసూత్రం చూపుతున్న అర్చకుడు



యర్రగుంట్లలో..

రేపటి నుంచి లక్ష్మీకంబగిరి స్వామి బ్రహ్మోత్సవాలు



అవుకు, ఏప్రిల్ 17: అవుకు మండలం ఎర్రమల్ల కొండలల్లో వెలసిన లక్ష్మీకంబగిరి స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 19 నుంచి 24వ తేదీ వరకు జరగ నున్నాయి. ఈ ఉత్సవాలకు ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు తరలివస్తారని ఆలయ ధర్మకర్త సూర్యప్రకాశ్ రెడ్డి, ఈవో నాగిరెడ్డి తెలిపారు. ఈనెల 19న అంకురార్పణ, ధ్వజారోహణ, శ్రీవారు కొండపైకి వెళ్ళుట, 20న హనుమద్వాహణ సేవ, 21న గరుడసేవ, 22న గజవాహన సేవ, రాయబారం, మాలధారణ భక్తుల దీక్షవిరమణ, 23న స్వామివారి కల్యాణం, సాయంత్రం రథోత్సవం, 24న పూర్ణాహుతి, వసంతోత్సవం, సాయంత్రం పారువేట, రాత్రికి ఉప్పలపాడు గ్రామంలో గ్రామోత్సవం నిర్వహిస్తారు.

'వన్యప్రాణుల సంరక్షణలో నిర్లక్ష్యం తగదు'

రుద్రవరం, ఏప్రిల్ 17: నల్లమలలో వన్యప్రాణుల సంరక్షణలో నిర్లక్ష్యం తగదని నంద్యాల జిల్లా అటవీశాఖ డిప్యూటీ డైరెక్టరు అనురాగ్‌మీనా అన్నారు. బుధవారం రుద్రవరం రేంజ్‌లో పర్యటించారు. సాసర్ పీట్, బేస్ క్యాంపులను పరిశీలించారు. ప్రొటెక్షన్ వాచర్లను బేస్‌క్యాంపుల్లో సౌకర్యలపై అడిగి తెలుసుకున్నారు. పెద్దపులుల సంఖ్య పెరిగిందని చెప్పారు. రేంజర్ శ్రీపతినాయుడు, డిప్యూటీ రేంజన్ ముర్తుజావలి, సిబ్బంది ఉన్నారు.

'వన్యప్రాణుల కోసం బోరు ఏర్పాటు': వన్యప్రాణుల దాహార్తీర్చేందుకు రుద్రవరం రేంజ్‌లో కొత్తగా బోరు తవ్వినట్లు రేంజర్ శ్రీపతినాయుడు బుధవారం తెలిపారు. రేంజ్ పరిధిలో ఇప్పటికి మూడు బోర్లు తవ్వించినట్లు తెలిపారు. మూడు బోర్లలో నీరు పుష్కలంగా లభించిందని రేంజర్ తెలిపారు.

తాగునీటి సమస్య పరిష్కరించండి

కొలిమిగుండ్ల రూరల్, ఏప్రిల్ 17: తాగునీటి సమస్య పరిష్కారానికి సిమెంట్ పరిశ్రమలు ముందుకు రావాలని ఎంపీడీవో సాయికృష్ణ విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని రాంకో, అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమలు తాగునీటి సమస్య ఉన్న గ్రామాల్లో నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని లేఖలు రాసినట్లు తెలిపారు. సీఎస్ఆర్ నిధుల కింద తాగునీటి సరఫరాను అందించాలని కోరినట్లు ఎంపీడీవో వెల్లడించారు.

కాల్చిన బీడీలను ఆర్పేసి పడేయాలి

డోన్(రూరల్), ఏప్రిల్ 17: కాల్చిన సిగరెట్లు, బీడీలు, అగ్గిపుల్లలు పారేసే ముందు ఆర్పివేసి పారివేయాలని డోన్ అగ్నిమాపక శాఖ అధికారి రంగస్వామి గౌడు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకుని పట్టణంలోని పలు పెట్రోల్ బంకు వద్ద డెమో నిర్వహించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

సంజామల , ఏప్రిల్ 17: త్రైత సిద్ధాంతం ఉగాది తెలుగు క్యాలెండర్‌ను బుధవారం సంజామలలో ఎస్ఐ రమేశ్‌రెడ్డి, త్రైత సిద్ధాంత ప్రభోధ సేవాసమితి హిందూ జ్ఞానవేదిక మండల అధ్యక్షుడు బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో శేఖర్, సురేశ్, ప్రభాకర్‌రెడ్డి, మల్లేశ్, ప్రసాద్ పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తలకు అన్నదానం



అన్నదానం చేస్తున్న ధర్మవరం సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు

డోన్(రూరల్), ఏప్రిల్ 17: డోన్ పట్టణంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ధర్మవరం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఆయన కుటుంబ సభ్యులు బుధవారం టీడీపీ కార్యకర్తలకు అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

రాక్షస పాలనకు రోజులు దగ్గర పడ్డాయి



టీడీపీలో చేరిన వారితో భూమా అఖిలప్రియ

దొర్నిపాడు, ఏప్రిల్ 17: రాష్ట్రంలో రాక్షస పాలనకు రోజులు దగ్గరపడ్డాయని మాజీ మంత్రి, ఆళ్లగడ్డ టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియ అన్నారు. బుర్రారెడ్డిపల్లె గ్రామ సర్పంచ్ గుండ్రాతి రాజ్యలక్ష్మి, ఉప సర్పంచ్ గుండ్రాతి బాల సుబ్బయ్య, వార్డు మెంబర్లు నరేంద్ర, ఏడుకొండలు, ఓబులమ్మ, రమణమ్మ, నాగలక్ష్మి, సుజాతతో పాటు 200 కుటుంబాలు సమక్షంలో బుధవారం టీడీపీలో చేరారు. మండల మాజీ అధ్యక్షుడు భూమా బ్రహ్మానందరెడ్డి, సిద్ధి సత్యం, వెంకటనాయుడు, దయానందరావు, రవికుమార్ ఉన్నారు.

నంద్యాల, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రాగానే అన్ని వర్గాల వారిని ఆదుకుంటామని మాజీ మంత్రి అఖిలప్రియ అన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలోని గీతా వీధికి చెందిన పది కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. అనంతరం కార్పెంటరు, ఆటో, లారీ అసోసియేషన్, తాపీ కార్మికులు, ఆర్యవైశ్యులతో పట్టణంలోని ఆమె స్వగృహంలో సమావేశం నిర్వహించారు.

చాగలమర్రి: వైసీపీ అరాచక పాలనకు అంతం తప్పదని భూమా అఖిలప్రియ అన్నారు. బుధవారం చాగలమర్రిలోని కోటగడ్డ వీధిలో ఇంటింటికి వెళ్లి సూపర్-6 పథకాల గురించి అవగాహన కల్పించారు. టీడీపీ నాయకులు అన్సర్‌బాషా, నల్లానాగరాజు, గుత్తి నరసింహులు, ఉసేన్‌వలి, వార్డు సభ్యురాలు కె.బీబీ, షరీఫ్, మాబులాల్, గఫార్, జెట్టి నాగరాజు పాల్గొన్నారు.

● చాగలమర్రి ఎస్సీ కాలనీలో అఖిలప్రియ సమక్షంలో ఎస్సీ కాలనీకి చెందిన పది కుటుంబాలకు పైగా వైసీపీ నుంచి టీడీపీలో చేరారు.

'చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి'

చాగలమర్రి, ఏప్రిల్ 17: చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టీడీపీ నాయకుడు జెట్టి నాగరాజు అన్నారు. బుధవారం చాగలమర్రిలోని 221, 222 బూత్‌ల పరిధిలో టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సూపర్-6 పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు టైలర్ ఖాదర్, వెంకటయ్య, సురేష్, ప్రసాద్, జోసఫ్. ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

'టీడీపీతోనే పేదల సంక్షేమం': టీడీపీతోనే పేదల సంక్షేమం సాధ్యమని టీడీపీ నాయకులు గోపాల్, బాబునాయుడు అన్నారు. బుధవారం డి.వనిపెంట గ్రామంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సూపర్-6 పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

'నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి'

చాగలమర్రి, ఏప్రిల్ 17: గ్రామాల్లో ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా ప్రజలు సహకరించి నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆళ్లగడ్డ రూరల్ సీఐ హనుమంతనాయక్ అన్నారు. చిన్నవంగలి గ్రామంలో సీఐ, ఎస్ఐ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో పోలీసు కవాతు నిర్వహించారు. పలు వీధుల్లో పర్యటించారు. సమస్యాత్మక గ్రామాలపై పోలీసు ప్రత్యేక నిఘా ఉంచామన్నారు.

టీడీపీలో చేరిన రైతు సంఘం నాయకుడు



కోట్ల దంపతుల సమక్షంలో టీడీపీలో చేరిన వడ్డె నారాయణ

డోన్(రూరల్), ఏప్రిల్ 17: సీపీఐ అనుబంధ సంఘం రైతు సంఘం నాయకుడు ఓబులాపురం వడ్డె నారాయణ కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. బుధవారం డోన్‌లో టీడీపీ కూటమి డోన్ అసెంబ్లీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ సమక్షంలో రైతు సంఘం నుంచి టీడీపీలో చేరారు. ఓబులాపురం మనోహర్‌గౌడు పాల్గొన్నారు.

● మండలంలోని లక్ష్మింపల్లె గ్రామంలో 20 కుటుంబాలు టీడీపీలో చేరాయి. బుధవారం మండలంలోని లక్ష్మింపల్లె గ్రామంలో కోట్ల సుజాతమ్మ సమక్షంలో 20 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి.

టీడీపీలో చేరిన బుడగజంగాల కుటుంబాలు : మండలంలోని దొరపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ సమక్షంలో బుడగజంగాలకు చెందిన 50 కుటుంబాలు టీడీపీలో చేరారు. గ్రామానికి చెందిన బుడగజంగాలు పాపన్న, బండి జమ్మన్న, ఇప్పి కదిరప్ప, కొండ ఎల్లయ్య, ఈ.నరసింహుడు ఉన్నారు.

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి: మండలంలోని దొరపల్లి, లక్ష్మింపల్లె, యాపదిన్నె గ్రామాల్లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ నిర్వహించారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసే సంక్షేమ పథకాల గురించి కోట్ల సుజాతమ్మ వివరించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వలసల రామక్రిష్ణ, మండల అధ్యక్షుడు శ్రీనివాసులు యాదవ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టీఈ కేశన్నగౌడు తదితరులు పాల్గొన్నారు.

ప్యాపిలి: మండలంలోని డిరంగాపురం, రాచవాండ్లపల్లి, బోయవాండ్లపల్లి, జక్కసానికుంట్ల గ్రామాల్లో డోన్ టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీ సాధికార సమితి కన్వీనర్ వై నాగేశ్వరరావుయాదవ్, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.